# ప్రశాంతంగా సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష

**ఈనాడు, హైదరాబాద్, విజయవాడ, న్యూస్‌టుడే:** సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కలిపి 99,555 మంది హాజరుకావాల్సి ఉండగా 37,500 మంది హాజరయ్యారు. హైదరాబాద్ నగరంలో వంద కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. హైదరాబాద్ కేంద్రాలకుగాను 48,898 మందికి హాల్ టిక్కెట్లు పంపిణీ చేయగా.. ఉదయం జరిగిన పేపర్-1కు 21,611 మంది, మధ్యాహ్నం జరిగిన పేపర్-2కి 21,238 మంది హాజరయ్యారు. హైదరాబాద్‌లో అత్యధికంగా 44.28 శాతం మంది పరీక్ష రాశారు. విజయవాడలోని 28 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 14,647 మంది ధరఖాస్తు చేసుకోగా పేపర్-1కు 4371 (29.84శాతం) మంది, పేపర్-2కు 4293 (29.31 శాతం) మంది హాజరయ్యారని కలెక్టర్ బాబు.ఎ. తెలిపారు. మొత్తం 1348 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించారు.